ఘనంగా రక్షాబంధన్ వేడుకలు


ఇల్లెందు: కౌన్సిలర్ జేకే శ్రీనివాస్‌కు రాఖీ కడుతున్న ఎమ్మెల్యే హరిప్రియ

తోబుట్టువుల అనురాగానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలను కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల్లో గురువారం ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. యువతులు, మహిళలతో ఇళ్లన్నీ సందడిగా కనిపించాయి. పండుగ నేపథ్యంలో రాఖీ, మిఠాయి దుకాణాలు మహిళలతో కిటకిటలాడాయి. అక్కాచెల్లెళ్లు తమ సోదరులకు నుదటిపై తిలకం దిద్ది చేతికి రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించారు. అదేవిధంగా ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు తమ సోదరులకు రాఖీలు కట్టేందుకు అత్తగారింటి నుంచి పుట్టిళ్లకు బస్సులు, ఆటోలు, ద్విచక్రవాహనాల్లో తరలిరావడంతో ప్రధాన రహదారులు రద్దీగా మారాయి. గ్రామాల్లో రక్షాబంధన్ సందడి నెలకొంది. అధికారులు, రాజకీయ నాయకులకు పలువురు మహిళలు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. – సాక్షి నెట్‌వర్క్


ఇల్లెందు: మున్సిపల్ చైర్మన్ డీవీ, కమిషనర్ కుమారస్వామి, మేనేజర్ అంకుషావలీకి రాఖీ కడుతున్న మున్సిపల్ కార్మికులు


కొత్తగూడెంటౌన్: కూనంనేని సాంబశివరావుకు రాఖీలు కట్టిన మహిళలు


డీఎస్పీ రెహమాన్‌కు రాఖీ కడుతున్న మహిళలు


బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో..


కొత్తగూడెంటౌన్: రాఖీ కడుతున్న షీటీం జిల్లా ఇన్‌చార్జ్ ఎస్సై పి.రమాదేవి


సుజాతనగర్: సోదరుడికి రాఖీ కడుతున్న ఏపీ నర్మద


టేకులపల్లిలో సోదరులకు రాఖీ కడుతున్న ఎమ్మెల్యే బానోతు హరిప్రియ


ఇల్లెందు: మున్సిపల్ వైస్ చైర్మన్ జానీపాషాకు రాఖీ కడుతున్న కౌన్సిలర్లు


జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్యకు రాఖీ కడుతున్న మహిళా నాయకురాలు


నాగా సీతారాములుకు రాఖీ కడుతున్న మహిళ


ఇల్లెందురూరల్: కొమరారంలో పూజారులకు రాఖీ కడుతున్న చెల్లెళ్లు


మున్సిపల్ చైర్మన్ డీవీకి రాఖీ కడుతున్న కౌన్సిలర్ లక్ష్మి


కొత్తగూడెంటౌన్: తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క


జూలూరుపాడులో అన్నకు రాఖీ కడుతున్న చెల్లెలు


వెంగన్నపాలెంలో...


కొమ్ముగూడెంలో...


సోదరికి నూతన వస్త్రాలను అందజేస్తున్న అన్న


పాల్వంచ: ఎడవల్లి కృష్ణకు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు


కొత్తగూడెంటౌన్: సోదరుడికి రాఖీ కట్టి హారతి ఇస్తున్న సోదరీమణులు


ఇల్లెందు: మున్సిపల్ చైర్మన్ డీవీకి రాఖీ కడుతున్న కౌన్సిలర్లు


ఇల్లెందురూరల్: ఒడ్డుగూడెంలో...


ఇల్లెందు: గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్‌కు రాఖీ కడుతున్న సోదరి


ఇల్లెందురూరల్: ఇందిరానగర్‌లో సెర్ప్ ఉద్యోగికి రాఖీ కడుతున్న ఎమ్మెల్యే హరిప్రియ


టేకులపల్లిలో రాఖీ వేడుకలో చిన్నారులు


సుజాతనగర్: 2 ఇంక్లైన్ సర్పంచ్ నగేష్‌కు రాఖీ కడుతున్న సోదరి

క్లుప్తంగా

నేడు లక్ష్మీనారాయణ కల్యాణ మహోత్సవం

పాల్వంచ: సంజయ్‌నగర్‌లోని శ్రీ మాలక్ష్మమ్మ ముత్యాలమ్మ దేవాలయంలో శ్రావణమాసం మూడో శుక్రవారం పురస్కరించుకుని శ్రీ లక్ష్మీ నారాయణ కల్యాణాన్ని మొదటిసారి నిర్వహించనున్నామని ఆలయ అధ్యక్షుడు కంచర్ల బాలకృష్ణ, అర్చకులు కృష్ణమాచార్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం అన్నదాన ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

వివాహాలకు ఆర్థిక సాయం

పాల్వంచ: పేద ఆర్యవైశ్యుల వివాహాలకు ఆర్థిక సహాయం కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు శ్రీ వాసవీ ఆర్యవైశ్య విద్యా, వివాహ సహాయ ట్రస్ట్ అధ్యక్షుడు సీహెచ్ దేవీప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాల్వంచ, కొత్తగూడెం, చంద్రుగొండ, ములకలపల్లి, దమ్మపేట, బూర్గంపాడు, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన పేద ఆర్యవైశ్యులు సెప్టెంబర్ 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు 9848183504, 9848723131 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

జెండా మోసిన వారికే టికెట్ ఇవ్వాలి


మాట్లాడుతున్న మంగీలాల్

ఇల్లెందు: సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ జెండా మోస్తున్న వారికే టికెట్ కేటాయించాలని టీపీసీసీ కార్యదర్శి భూక్యా మంగీలాల్ నాయక్ కోరారు. ఇల్లెందులో గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ కోసం 38 మంది దరఖాస్తు చేశారని తెలిపారు. ఇందులో పార్టీ జెండా మోస్తూ, ప్రజల సమస్యలపై పోరాడుతున్న వారిని అధిష్టానం గుర్తించాలని విన్నవించారు. కాగా, ప్రస్తుత ఎమ్మెల్యే అభివృద్ధి పేరిట పార్టీ మారినా ఆ పరిస్థితులు లేవని పేర్కొన్నారు. అధిష్టానం స్పందించి తనలాంటి వారిని గుర్తించాలని మంగీలాల్ కోరారు.

విధుల్లో సెల్ వాడకం తగ్గించండి

పాల్వంచ: కేటీపీఎస్ కాంప్లెక్స్ పరిధిలో ఉద్యోగులు మొబైల్ వాడకాన్ని తగ్గించాలని అధికారులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల కాలంలో ఉద్యోగులు అత్యధికంగా ఫోన్‌లో తమ సమయాన్ని కేటాయిస్తూ విధులను విస్మరిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. కోల్ ప్లాంట్, యూనిట్, ఇతర విభాగాల్లో పనిచేసే సిబ్బంది సెల్‌లో మాట్లాడటం, చాటింగ్‌లు, మెసేజ్‌లు పంపడం, వీడియోలు చూస్తూ కాలక్షేమం చేస్తున్నారు. అవసరానికి మించి సమయాన్ని వృథా చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో కర్మాగారంలో విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, డ్యూటీలో ఫోన్ల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. విధుల్లో మరింత జాగ్రత్తగా, అప్రమతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, విధుల నిర్లక్ష్యం వల్ల సంస్థకు నష్టం వాటిల్లే అవకాశాలు ఉంటాయని హెచ్చరించారు. మరోసారి ఫోన్లు వాడుతున్నట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని సీఈ ఎం.ప్రభాకర్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు.

పోలీసు అధికారులకు రాఖీలు


డీఎస్పీకి రాఖీ కడుతున్న విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు

పాల్వంచరూరల్: రక్షా బంధన్ సందర్భంగా పాల్వంచ విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు గురువారం స్థానిక డీఎస్పీ డి.వెంకటేష్, సీఐ, వినయ్ కుమార్, ఎస్‌ఐ రాములతోపాటు స్టేషన్ సిబ్బందికి రాఖీలు కట్టారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేశి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు కోమటినేని నాగమణి, జిల్లా కార్యదర్శి గంగాధరి సీత, జిల్లా ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్ వింజమూరి మురళీకృష్ణ చార్యులు, పాల్వంచ ప్రఖండ సహకార్యదర్శి భూక్యా మోహన్, ప్రఖండ సంఘటన కార్యదర్శి తోట లక్ష్మీ, జైన్‌కుమార్ పాల్గొన్నారు.

సన్మానం


డాక్టర్ కుమారస్వామిని సన్మానిస్తున్న నాయకులు

కొత్తగూడెంటౌన్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.కుమారస్వామి పుట్టినరోజు సందర్భంగా గురువారం టీఆర్ఎస్ పార్టీ నాయకులు, 35వ వార్డు కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఓ డాక్టర్ సుందరం, డాక్టర్ భవాని, రమేష్, రజినీకాంత్ బండారి, శ్రీనివాస్, సర్వరాజ్, బాబీ, డాక్టర్లు, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

ఎడవల్లి కృష్ణకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వండి


మాట్లాడుతున్న బీసీ సంఘం నాయకులు

కొత్తగూడెంరూరల్: ఎన్నో ఏళ్లుగా పార్టీకి సేవలు అందిస్తున్న బీసీ నాయకుడు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేయాలని బీసీ ఐక్య వేదిక సంఘం నాయకులు పార్టీ అధిష్టానాన్ని కోరారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 30 సంవత్సరాలుగా ఎడవల్లి కృష్ణ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నట్లు చెప్పారు. పార్టీ అధిష్టానం గుర్తించి ఎడవల్లికి బీసీ కోటాలో టికెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే హైదరాబాద్‌లోని గాంధీ భవన్ ఎదుట నిరసన తెలుపుతామన్నారు. సమావేశంలో సకినాల వెంకటేశ్వరరావు, కట్ట సోమయ్య, నూకల రంగరావు, బి.కిషోర్, సిరంగి శ్రీనివాస్, సారంగపాణి, ఆర్‌టీసీ నాగేశ్వరరావు, నాగభూషణం, గురిజాల సత్యనారాయణ, సాంబయ్య, తరాల కోటేశ్వరరావు, చంద్రగిరి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

వైద్యసిబ్బంది సమయపాలన పాటించాలి

పాల్వంచరూరల్: మండల పరిధి ఉల్వనూరులోని గిరిజన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని గురువారం జాతీయ సంక్రమిత వ్యాధుల ప్రోగ్రాం జిల్లా అధికారి మణికంఠరెడ్డి అకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 10గంటలకు పీహెచ్‌సీకి చేరుకుని రికార్డులను పరిశీలించగా వైద్యసిబ్బంది అర్ధగంట ఆలస్యంగా హాజరుకావడంతో సీరియస్ అయ్యారు. వైద్యసిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. టీబీ, షుగర్ తదితర వ్యాధులకు సంబంధించి క్షేత్రస్థాయిలో గుర్తించాలని సూచించారు.

రేపు 'ప్రియదర్శిని'లో జాబ్‌మేళా


జాబ్‌మేళా పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జిల్లా ఉపాధి కల్పనాధికారి విజేత తదితరులు

కొత్తగూడెంటౌన్: కొత్తగూడెం పట్టణ పరిధి బస్టాండ్ సెంటర్‌లోని ప్రియదర్శిని కళాశాలలో శనివారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ కాటేపల్లి నవీన్‌బాబు తెలిపారు. గురువారం ప్రియదర్శిని డిగ్రీ, పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో జాబ్‌మేళా పోస్టర్లను జిల్లా ఉపాధి కల్పనాదికారి విజేత, కళాశాల డైరెక్టర్ శ్రీరామనేని చలపతిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ నయూమ్‌పాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

2019 – 2023 విద్యా సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు ప్లేస్‌మెంట్ అధికారి శ్రీనివాస్ 8008761711ను సంప్రదించాలని కోరారు.

అదనపు కలెక్టర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు


పర్సా రాంబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాల్వంచరూరల్: జిల్లా అదనపు కలెక్టర్ పర్సా రాంబాబును గురువారం పాల్వంచ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మల్లేల శ్రీరామ్మూర్తి, పట్టణ అధ్యక్షుడు రాజ్‌గౌడ్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. పలు సమస్యలు విన్నవించారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ గుడి డైరెక్టర్ లక్ష్మీనారాయణ, గౌడ సంఘం నాయకులు చెవుగాని నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు


ముత్యాలమ్మ తల్లి ఆలయంలో భక్తులు

పాల్వంచ: గాంధీనగర్‌లోని ముత్యాలమ్మ తల్లి ఆలయం గురువారం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా పౌర్ణమి పురస్కరించుకుని అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు, పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గంగపురి నాగేశ్వరరావు, ఆలయ పూజారి గడ్డం భాస్కర్ దాస్, కేసుపాక వెంకటేశ్వర్లు, రాంబాయమ్మ, నాగమణి పాల్గొన్నారు.

ఇల్లెందులో 127 శాతం బొగ్గు ఉత్పత్తి


కొత్తగూడెంలో పీవీకే-5షాఫ్ట్ గని వివరాలు తెలుసుకుంటున్న జీఎం శాలేంరాజు

ఇల్లెందు: బొగ్గు ఉత్పత్తిలో ఆగస్టు నెలకు గాను ఇల్లెందు ఏరియా అగ్రస్థానంలో నిలిచిందని ఏరియా జీఎం జాన్‌ఆనంద్ వెల్లడించారు. ఇల్లెందులో గురువారం ఆయన మట్లాడుతూ.. ఆగస్టులో 2.13 లక్షల టన్నులకు గాను 2.70 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేయడంతో 127 శాతంగా నమోదైందని తెలిపారు. అలాగే, 1.53 లక్షల టన్నులు బొగ్గు రైలు మార్గం ద్వారా, 0.20 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా ఆర్‌సీహెచ్‌పీ ద్వారా 0.96 లక్షల రవాణా చేశామని చెప్పారు. ఆతర్వాత ఉద్యోగ విరమణ చేసిన జి.ప్రభాకర్‌రావు, విజయభాస్కర్, ఎస్‌వీ.రమణను జీఎం సన్మానించారు. ఈ సమావేశంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాస్, ఏజీఎం(ఐఈడీ) గిరిధర్‌రావు, డీజీఎం పర్సనల్ మోహన్‌రావుతో పాటు యూనియన్ ప్రతినిధులు రంగనాథ్, సారయ్య, సైదులు, లచ్చిరాం, శంకర్ పాల్గొన్నారు.

కొత్తగూడెం ఏరియాలో 121 శాతం...

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియాలో ఆగస్టు నెలలో 121 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైందని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శాలేంరాజు తెలిపారు. కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. 9.39 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 11.39 లక్షల టన్నులు (121శాతం) ఉత్పత్తి నమోదైందని చెప్పారు. అలాగే, 13.08 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసినట్లు తెలిపారు. అనంతరం జీఎం పీవీకె-5షాఫ్ట్ గనిని సందర్శించారు. గనిలో బొగ్గు ఉత్పత్తి, రవాణాపై చర్చించారు. కార్యక్రమంలో ఏజీఎంలు రామకృష్ణ, సుమలత, అధికారులు పాలడుగు శ్రీనివాస్, కిరణ్‌బాబు, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా ఉండాలి


తిలక్‌నగర్‌లో వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఆర్డీఓ శిరీష, అధికారులు

ఇల్లెందురూరల్: గృహలక్ష్మి, దళితబంధు దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్డీఓ శిరీష ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ అధికారులతో దరఖాస్తులపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ.. గృహలక్ష్మి దరఖాస్తులలో నమోదు చేసిన అంశాలను పరిశీలించి వారి అర్హతను నిర్ధారించాలన్నారు. అర్హులైన వారిలో గిరిజన, గిరిజనేతరుల దరఖాస్తులను వేరు చేసి చట్టాలకు లోబడి పరిశీలించాలని చెప్పారు. గిరిజనేతరులైతే 1970కి ముందు భూమి కొనుగోలుకు సంబంధించిన బాండ్ పేపర్ ఒరిజినల్‌ను పరిశీలించాలని సూచించారు. దళితబంధు దరఖాస్తులను కూడా నిశితంగా పరిశీలించాలన్నారు.

ఎవరైనా అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం విజయలక్ష్మీనగర్, తిలక్‌నగర్ గ్రామపంచాయతీలలో గిరిజనేతరులు కొనుగోలు చేసిన భూములను, వారు రాసుకున్న భాండ్‌పేపర్లను క్షేత్ర పర్యటనలో ఆర్డీఓ స్వయంగా పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ ధనసరి స్రవంతి, తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో బాలరాజు, ఎంపీవో చిరంజీవి, కార్యదర్శులు సుస్మిత, తిరుపతిరావు పాల్గొన్నారు.